



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

పేజీలు : 4 వెల రూ.4/-

సంపుటి : 7 సంచిక : 241

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 2 ఫిబ్రవరి 2024


## ప్రజా పాలన దరఖాస్తుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో మరో రెండు గ్యారంటీలను అమలు చేద్దామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నఅర్హులందరికీ లబ్ధి జరిగేలా గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మరో రెండు గ్యారంటీల అమలుకు సన్నాహాలు చేయాలని అధికారుల ను ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తులపై గురువారం సచివాలయం లో కేబినేట్ సబ్ కమిటీ మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సమావేశంలో ఉన్నారు. రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాలపై సంబంధిత విభాగాల అధికారులతో చర్చించారు. ఈ మూడు గ్యారంటీల అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వీటిలో రెండింటిని తక్షణమే అమలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం చెప్పారు. ఒక్కో గ్యారంటీ అమలుకు ఎంత ఖర్చవుతుంది.. ఎంత మందికి లబ్ధి కలుగు తుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ బడ్జెట్ లోనే వాటికి అవసరమైన నిధులు కేటాయించాలని సీఎం ఆర్థిక శాఖకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు మరోసారి కేబినేట్ సబ్ కమిటీతో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టారు. ఇందులో ప్రభుత్వం ప్రకటించిన అయిదు గ్యారంటీలకు అర్హులైన వారందరి నుంచి గ్రామసభలు, వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. అయిదు గ్యారంటీలకు మొత్తం 1,09,01,255 దరఖాస్తులు నమోదయ్యాయి. జనవరి 12వ తేదీ నాటికే వీటికి సంబంధించిన డేటా ఎంట్రీ రికార్డు సమయంలో పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు నివేదించారు. వచ్చిన దరఖాస్తుల్లో కొందరు ఒకే పేరుతో రెండు మూడు దరఖాస్తులు ఇచ్చారని, కొన్నింటికి ఆధార్, రేషన్ కార్డు నెంబర్లు లేవని అధికారులు వివరించారు. అలాంటి దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన జరపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అర్హులైన వారెవరూ నష్టపోకుండా ఒకటికి రెండు సార్లు సరి చూడాలని కోరారు. దరఖాస్తుల్లో తప్పులుంటే వాటిని సరిదిద్దుకునేందుకు ఎంపీడీవో ఆఫీసుల్లో లేదా తదుపరి నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో మరోసారి అవకాశమిచ్చే ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు.

## తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక డైరీ అవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక 2024 సంవత్సరం డైరీని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గురువారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరేందుకు జర్నలిస్టులు తమవంతు కృషి చేయాలని సీఎం కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక అధ్యక్షుడు బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మహ్మద్ సాదిక్ పాష, వైస్ ప్రెసిడెంట్లు కోడురు శ్రీనివాసరావు, జంగిటి వెంకటేష్, జాయింట్ సెక్రటరీ మధు మల్కేడికర్, కోశాధికారి సురేశ్ వేల్పుల, ఎక్జిక్యూటివ్ మెంబర్లు సోము సముద్రాల, కంచెరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకార మహొత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన శాసనసభ్యులు కోన రఘుపతి..













**బాపట్ల,కలంకౌంటర్ :** గురువారం మాజీ డిప్యూటీ స్పీకర్ శాసనసభ్యులు కోన రఘుపతి బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి నూతన కమిటీకి అభినందనలు తెలిపారు ఆయన మాట్లాడుతూ నూతనంగా బాపట్ల జిల్లా ఏర్పడిన సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని వైశ్యులందరూ ఒకే తాటిపై నిలబడి వారికి కావలసిన హక్కుల్ని ఏర్పరుచుకోవాలని ఆర్యవైశ్యులందరూ పలు సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. తదుపరి బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు తూనుగుంట్ల శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 4వ తారీఖు ఆదివారం సాయంత్రం జరుగు ప్రమాణ స్వీకార మహొత్సవ ఏర్పాట్లు గురించి నూతన కమిటీతో చర్చించి దాని కావలసిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి రాష్ట్రంలోనే ఉన్నత స్థాయి లో బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో నూతన గౌరవ అధ్యక్షులు కొత్త మాసు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మద్దాలి సంజీవ గుప్త, కోశాధికారి అచ్యుత శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ ఎం.బి.ఎల్ నారాయణమూర్తి, అదనపు ప్రధాన కార్యదర్శి నంబూరు శ్రీ వీర వెంకట సత్య ప్రసాద్, అదనపు కోశాధికారి తూనుగుంట్ల శ్రీధర్, చీఫ్ ఆర్గనైజర్ మట్టుపల్లి సుబ్బారావు, అదనపు చీఫ్ ఆర్గనైజర్ తూనుకుంట్ల సుబ్బారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆలపాటి సాంబశివరావు, అదనపు ఆర్గనైజింగ్ కార్యదర్శి కనికి చర్ల వెంకట శివప్రసాద్, ప్రచార కార్యదర్శి పేర్ల నాగేశ్వరరావు, అదనపు ప్రచార కార్యదర్శి భయ్యా వెంకట ఆంజనేయులు, అదనపు కోఆర్డినేటర్ బొలిశెట్టి రాంబాబు అధికార ప్రతినిధి యెండూరి రమేష్ కుమార్, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నంబూరు నాగభూషణం, శ్రీ పొట్టి శ్రీరాములు పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు వేణుగోపాల్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణస్వీకారం

- విపక్ష నేతగా తొలిసారి టీఎస్ అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్
- స్పీకర్ ఛాంబర్ లో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం
- హ్యాండ్ స్టిక్ సాయంతో ఎవరి సహాయం లేకుండా నడిచిన కేసీఆర్

**తెలంగాణ, కలంకౌంటర్ :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీకి చేరుకున్న ఆయనకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు స్వాగతం పలికారు. కేసీఆర్ నేరుగా అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్ కు చేరుకున్నారు. ఆయన చేత ఎమ్మెల్యేగా స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చిన సమయంలో పార్టీ ఎమ్మెల్యేలంతా అక్కడే ఉన్నారు. అయితే ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేలలో ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్ మాత్రం అక్కడ కనిపించకపోవడం గమనార్హం. ఇంకోవైపు తుంటి ఎముక ఆపరేషన్ తర్వాత కేసీఆర్ చాలా వరకు కోలుకున్నట్టుగా కనిపిస్తోంది. హ్యాండ్ స్టిక్ ఆధారంగా, ఎవరి సహాయం లేకుండానే ఆయన నడిచారు. చాలా యాక్టివ్ గా కనిపించారు. ముఖ్యమంత్రిగా గత పదేళ్ల కాలంలో అసెంబ్లీ గేట్ నెంబర్ 1 ద్వారా రాకపోకలు సాగించిన కేసీఆర్ ఈరోజు గేట్ నెంబర్ 2 ద్వారా అసెంబ్లీకి రావడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి విపక్ష నేతగా ఆయన అసెంబ్లీలోకి అడుగుపెట్టారు.



## గుడ్లూరు మండలంలో రెండు కుటుంబాలను పరామర్శించిన నారా భువనేశ్వరి

- ఒక్కో కుటుంబానికి మూడు లక్షల చెక్కు అందజేత.
- చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుంది







**కందుకూరు, కలంకౌంటర్ :** గుడ్లూరు మండలంలో నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం గుడ్లూరు లో చంద్రబాబు నాయుడు అరెస్టుకు మనోవేదనకు గురి అయ్యి చనిపోయిన పువ్వాడ చిన వెంకయ్య కుటుంబాన్ని పరామర్శించారు. చిన్న వెంకయ్యకు నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు మూడు లక్షల చెక్కును అందజేశారు. తరువాత దారకానిపాడు గ్రామంలో చనిపోయిన దగ్గుమాటి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించి, వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, 3 లక్షల ఆర్థిక సహాయాన్ని, ఆయన భార్య కోటేశ్వరమ్మకు నారా భువనేశ్వరి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి తీరని అన్యాయం ద్రోహం జరిగాయి. మళ్లీ బాబు వస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది, యువతకు ఉద్యోగాలు వస్తాయి. ప్రతి ఒక్కరికి తప్పకుండా మేలు జరుగుతుంది. మహిళలు యువత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నారా భువనేశ్వరి కోరారు. అనంతరం దారకానిపాడు గ్రామం నుంచి బయలుదేరి సీతారామపురం, లింగసముద్రం మండలం చినపవని, పెదపవని మీదుగా ఉదయగిరి నియోజకవర్గం వైపు వెళ్లారు. మధ్యలో ప్రతి గ్రామంలోనూ పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలకగా. భువనేశ్వరి గారు వారందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు టిడిపి ఇన్చార్జ్ బి.విజయ్ కుమార్, మాజీ శాసనసభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు దివి సౌభాగ్య, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గుడ్లూరు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## సిఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



**విజయవాడ,కలంకౌంటర్ :** తిరుపతి జిల్లా కలెక్టర్ గా నియమితులైన డా.జి.లక్ష్మీశ గురువారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఇప్పటి వరకూ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గా పని చేసిన లక్ష్మీశను ప్రభుత్వం ఇటీవల ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ గా నియమించడం జరిగింది.ఈసందర్భంగా సిఎస్ డా.జవహర్ రెడ్డి తిరుపతి కలెక్టర్ లక్ష్మీశ కు శుభాకాంక్షలు తెలిపారు.

## పోర్టబుల్ స్క్రూ కంప్రెసర్ల అప్ గ్రేడెడ్ శ్రేణిని ఆవిష్కరించిన ఈఎల్ జీఐ




**ఒంగోలు, కలంకౌంటర్ :** ప్రపంచంలో ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ ఉత్పత్తిదారులలో సరికొత్త ట్రాలీ మౌంటెడ్ పోర్ట బుల్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్ ను ఆవిష్కరించినట్టు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటన లో తెలిపారు. రాజస్థాన్లోని జైపూర్ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్ (జేఈసీసీ) లో జ రుగుతున్న ఇండియా స్టోన్ మార్ట్ 2024 12వ ఎడిష న్ లో దీన్ని పరిచయం చేసినట్లు తెలియజేశారు. మైనింగ్ పరిశ్రమ కోసం ఈఎల్ జీఐ వారి విద్యుత్ ఆధారిత పీజీ110 ఈ, పీజీ55 ఈ, పీజీ75 ఈ పోర్టబుల్ ఎయిర్ కంప్రెషర్లను కూడా ప్రదర్శించినట్లు తెలిపారు. ఇంటర్నేషనల్ స్టోన్ ఇండస్ట్రీ ట్రేడ్ ఫెయిర్ 20 24 ఎడిషన్ కు ప్రపంచవ్యాప్తంగా రాతి పరిశ్రమ నుంచి 30,000 మందికి పైగా సందర్శకులు, కీలక నిర్ణయాలు తీసుకునేవారు హాజరవుతా రని భావి స్తున్నామని ఈ సందర్భంగా చెప్పారు. కంప్రెసర్ 3-దశల ఎయిర్ ఫిల్టరేషన్ సిస్టమ్ సరైన పనితీరును అందిస్తుందన్నారు. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ ప్యానెల్ మెరుగైన భద్రత, విశ్వసనీయత, డ్రిల్లర్-అనుకూల కార్యకలాపాలకు వీలుగా ఉంటుందని వివరించారు. ఈఎల్ జీఐ వారికి దేశ వ్యాప్తంగా ఉన్ననెట్ వర్క్ సర్వీస్ సెంటర్లు, శిక్షణ పొందిన సర్వీస్ టెక్నీషియన్లు ప్రతి కస్టమర్కు అంతరాయం లేని సేవలను అందిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నూతన కమీషనర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన తిరువూరు నగర పంచాయితీ కౌన్సిలర్లు



**ఎన్టీఆర్ జిల్లా తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు నగర పంచాయితీ నూతన కమీషనర్ గా నియమితులైన లోవరాజు కి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన తిరువూరు నగర పంచాయతి కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్,మూడు దుర్గా రావు,పరసా సత్య నారాయణ,సుందరకుమార్ ,ఇనపనూరి రవి,పాలెం గోపాల రావు, వైసీపీ నాయకులు కంటే చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన కమీషనర్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం లో గురువారం కలెక్టరేట్లోని చాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వి.వి.ఎస్.బాపిరాజు

## అద్భుతమైన ప్రదర్శనలతో సూపర్ జోడి రెండో ఎపిసోడ్ ఈ ఆదివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో!

**ఒంగోలు,కలంకౌంటర్ :** తెలుగు టెలివిజన్ రంగంలో తిరుగులేని ఛానల్గా రాణిస్తున్న జీ తెలుగు ప్రారంభించిన సరికొత్త నాన్ఫిక్షన్ షో సూపర్ జోడీ. సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోగా ఘనంగా లాంచ్ చేసిన ఈ షో మొదటి మెగా లాంచ్ ఎపిసోడ్ అభిమానులను ఎంతగానో అలరించింది. మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రెండో ఎపిసోడ్ తో సూపర్ జోడీ షో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రతి ఆదివారం అదిరిపోయే ఎపిసోడ్లతో అలరించేందుకు సిద్ధమవుతున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ ఫిబ్రవరి 04న, ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో మాత్రమే! గత ఆదివారం ప్రసారమైన సూపర్ జోడీ మొదటి ఎపిసోడ్ నవ్వులు, భావోద్వేగాలు, అదిరిపోయే ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించింది. ఫిబ్రవరి 4న రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్ తో జీ తెలుగు ప్రేక్షకులను మరింత ఉర్రూతలూగించనుంది. మొదటి ఎపిసోడ్ లాగే రెండో ఎపిసోడ్ కూడా ప్రతిభ, అందం, వినోదం సమ్మేళనంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది. ఈ సెలబ్రిటీ డాన్స్ షో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టి బుల్లితెరపై సంచలనంగా మారింది. ఎవరీన్ యాంకర్ ఉదయ భాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోకి అందాల తారలు మీనా, శ్రీదేవి విజయ్ కుమార్తో పాటు ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. వినోదభరితంగా సాగిన మొదటి ఎపిసోడ్లో నలుగురు డైనమిక్ సెలబ్రిటీ జోడీలు మేఘన - మహేష్, శ్రీ సత్య- సంకేత్, మున్నా-హర్షల మరియు కరమ్ డాలీ తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యంలో ముంచెత్తిన ఈ జోడీల ఆకట్టుకునే ప్రదర్శనలు సూపర్ జోడి షో రానున్న ఎపిసోడ్లకి ప్రతీకగా నిలిచాయి. ఇక, 'ఆపరేషన్ వాలెంటైన్' ప్రమోషన్ లో భాగంగా సూపర్ జోడీ గ్రాండ్ లాంచ్కి మెగా




ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా హాజరై మరింత గ్లామర్ జోడించారు. ఈ ఎపిసోడ్ కొనసాగింపుగా ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్లో మరో నాలుగు సెలబ్రిటీ జోడీలైన తనూజ-కృష్ణ, పింకీ-శివ, అంజనా- సంతోష్, దిలీప్-యష్మి ఆకట్టుకునే ప్రదర్శనలతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్నారు. టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ భాగం కానున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ని చూసేందుకు మీరూ సిద్ధంకండి!

## నిరుపేదలకు అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేయుటకు చర్యలు

● జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** అర్హులైన భూమిలేని నిరుపేదలకు అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. గురువారం కలెక్టరేట్లో కలెక్టర్ వారి ఛాంబర్ నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఏడాది మే 22 తేదీన మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ పనులు ప్రారంభోత్సవానికి మచిలీపట్నం వచ్చిన సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు, మచిలీపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు వారి కోరిక మేరకు మచిలీపట్నం మండల పరిధిలో మొత్తం 11 గ్రామాలలో (పోలాటి తిప్ప, కొత్తపల్లి తుమ్మలపాలెం, తాళ్లపాలెం, కానూరు, పెదపట్నం, పల్లె తుమ్మలపాలెం, కోన, రుద్రవరం, గుండు పాలెం, చిన్నాపురం, వాడపాలెం) 12,311 .21 ఎకరాల భూమిని ప్రాథమికంగా గుర్తించి, ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించవలసిందిగా ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తయిన తర్వాత మొత్తం 12,311 .21 ఎకరాల్లో 2193 .74 ఎకరాలు 1570 మంది ఒరిజినల్ ఎస్సైన్దారులు లేదా వారి వారసుల స్వాధీనంలో ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని, 9,729 .92 ఎకరాలు ఇతరుల స్వాధీనంలో ఉండి సాగు చేసుకున్నట్లుగా గుర్తించినట్లు, మరియు 387 .55 ఎకరాలు అసైన్మెంట్ చేయుటకు వీలుపడని భూమిగా గుర్తించినట్లు తెలిపారు. ఏపీ ఎస్సైన్మెంట్ ల్యాండ్స్ చట్టం 1977 అనుసరించి ఇతరుల స్వాధీనంలో గల భూములకు, ఒరిజినల్ ఎస్సైని దారులకు, ప్రస్తుతం అనుభవంలో ఉన్నవారికి నోటీసులు జారీ చేస్తున్నట్లు



తెలిపారు. నోటీసులు అందిన 15 రోజుల లోపు వారి రాతపూర్వక సంజాయిషీ/ అభ్యంతరాలు మచిలీపట్నం తాసిల్దార్ వారికి సమర్పించవలసి ఉంటుందన్నారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత గ్రామ వీఆర్వో లేదా మచిలీపట్నం తాసిల్దార్ లేదా ఆర్డీవో గారిని సంప్రదించవచ్చునని తెలిపారు. నిర్ణీత గడువు ముగిసిన తదుపరి మచిలీపట్నం తాసిల్దార్ ఒరిజినల్ అసైన్మెంట్ దారుల స్వాధీనంలో లేని ప్రభుత్వ భూములను ప్రభుత్వమునకు స్వాధీనపరచెదరని, అర్హులైన భూమిలేని నిరుపేదలకు అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## సలహాదారులు కోసం రూ 680 కోట్లు ఖర్చు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్, బూరగడ్డ వేదవ్యాస్ మచిలీపట్నంలో గురువారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన పత్రిక ప్రకటన వివరాలు... వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ సలహాదారుల కోసమే ఖర్చు పెట్టింది రూ.680 కోట్ల ప్రజాధనం. ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కోసం ఖర్చు చేసిందే రూ.140 కోట్లు. ప్రభుత్వం నియమించిన సలహాదారులు ఎవరు ఎన్ని సలహాలు ఇచ్చారు... వారికి ఎంత మేర ఖర్చు చేశారు అనే వివరాలపై ప్రభుత్వం శాసనసభ వేదికగా సమాధానం చెప్పాలి. 89 మంది సలహాదారులను నియమించడం, వారి అర్హతలను ఎవరికి తెలియకుండా దాచిపెట్టడం వెనుక ఆంతర్యం ఏంటి..?? సలహదారుల నియామకం విషయంలో గౌరవ హైకోర్టును కూడా ప్రభుత్వం తప్పుదారి పట్టించింది. తన ప్రభుత్వంలో ఎంతమంది సలహాదారులు ఉన్నది ముఖ్యమంత్రికి కూడా తెలియదు. అసలు ఎవరి మాట పట్టించుకోని ముఖ్యమంత్రి కనీసం పాలనలో ఒక్క విలేకరుల సమావేశం కూడా నిర్వహించని ముఖ్యమంత్రి సలహాదారుల నుంచి ఏం సలహాలు తీసుకున్నారో ప్రజలకు తెలియాలి. వారు ఇచ్చే సలహాలను సీఎం నిజంగా తీసుకుని అమలు చేస్తున్నారా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించకుండా ఐబీ సిలబస్ అమలు అంటున్నారు ఏ సలహాదారు చెబితే ఈ విద్యా విధానంలో మార్పు తెచ్చారు ఈ సలహాదారుల వల్ల ప్రజలకు, రాష్ట్రానికి జరిగిన మేలు ఏంటో ప్రభుత్వం చెప్పగలదా ఎంతమంది సలహాదారులు ఉన్నారు.. వారెవరో.. కనీసం ముఖ్యమంత్రికి కూడా తెలియదు సీఎంతో రోజూ మాట్లాడేది కేవలం ఇద్దరు సలహాదారులు మాత్రమే సీఎం మీడియా ముందుకు వచ్చి.. తాను పెట్టుకున్న సలహాదారులు వివరాలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం 140 కోట్లు ఒక్క సజ్జల కోసం ఖర్చు చేస్తే.. ఏమనుకోవాలి ప్రభుత్వ సొమ్మును తీసుకొంటూ... ప్రతిపక్షాలను సజ్జల విమర్శిస్తారా జగన్ కు చిత్తశుద్ధి ఉంటే.. ఏపని కోసం సలహాదారులను అమలు చేశారు.. వారు ఇచ్చిన సలహాల వల్ల ఏ అంశాలలో మార్పు జరిగాయో పూర్తి వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని సీఎంను డిమాండ్ చేస్తున్నాం అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలను వదిలేసి సలహాదారుల కోసం 680 కోట్లు ఖర్చు పెడతారా ఏ బడ్జెట్ కింద ఈ డబ్బు ఖర్చు పెట్టారో రేపు శాసనసభ సమావేశాల్లో చెప్పాలి అసలు సలహాదారుల్లో ఎంతమందికి ఆ అర్హత ఉందో చెప్పగలరా ఒక్క సజ్జల కోసం 140 కోట్లు ఎలా ఖర్చు పెట్టారో సీఎం ప్రజలకు వివరణ ఇవ్వాల్సిందే అన్నారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నారా భువనేశ్వరి

● నారా భువనేశ్వరి తో ఫోటో దిగిన గ్రామస్తులు



**కందుకూరు,కలంకౌంటర్ :** నారా భువనేశ్వరి గారు గుడ్లూరు వెళుతూ, మధ్యలో కొండముడుసుపాలెం గ్రామంలో ఆగి, రామాలయంలో కొబ్బరికాయ కొట్టి దేవుని దర్శించుకోవడం జరిగింది. తర్వాత గ్రామస్తుల కోరిక మేరకు వారితో ఫోటో దిగారు.

## దామచర్ల సత్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరిక



**మద్రిపూడి, కలంకౌంటర్ :** మండలంలోని వల్లయపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దామచర్ల సత్య ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కొంతమంది తెలుగు దేశం పార్టీలో చేరారు, ఈ సందర్భంగా సత్య టిడిపి కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో మద్రిపూడి మండల టిడిపి కన్వీనర్ చేరెడ్డి నరసారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాద్రమొతు శ్రీనివాసులు మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు టిడిపి అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ నాయకులు కొండ కోటిరెడ్డి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## నేను, రేవంత్ రెడ్డి మంచి మిత్రులం.. గోవాలో హోటల్ కొన్నా: మల్లారెడ్డి




**తెలంగాణ, కలంకౌంటర్ :** అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డిల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనేది. పలు సందర్భాల్లో ఇద్దరూ ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు గుప్పించుకున్నారు. తాజాగా ఈరోజు అసెంబ్లీ ఆవరణలో మల్లారెడ్డి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను, రేవంత్ రెడ్డి మంచి మిత్రులమని... ఇద్దరం టీడీపీ నుంచి వచ్చిన వాళ్లమని చెప్పారు. తాను, రేవంత్ కలిస్తే తప్పేముందని అన్నారు. కీసర ఆలయం కార్యక్రమానికి ఆహ్వానించేందుకు రేవంత్ రెడ్డిని కలుస్తానని చెప్పారు. రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని అన్నారు. గోవాలో ఇప్పటికే తాను ఒక హోటల్ కొన్నానని మల్లారెడ్డి చెప్పారు. గోవాలో రియలెస్టేట్ వ్యాపారం చేస్తానని తెలిపారు. హైదరాబాద్ లో రియలెస్టేట్ బిజినెస్ స్లో అయిందని చెప్పారు. మరోవైపు ఇటీవల కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మల్లారెడ్డి... ఇదే తనకు చివరి టర్మ్ అని, వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని తెలిపారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిచానని.. ప్రజల ఆశీర్వాదంతో ఒకసారి మంత్రిగా చేశానని చెప్పారు. భవిష్యత్తులో రాజకీయాల్లో లేకపోయినా ప్రజాసేవ చేస్తానని తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ అభివృద్ధి కి పెద్ద పీట



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ నవభారత్ నిర్మాణ లక్ష్యంగా పేద మహిళలు కు యువత కు రైతులకు సామాన్య ప్రజలకు పట్టణ పల్లె లు అన్ని ప్రాంతాల అభివృద్ధికి ఈ బడ్జెట్ ఉందని రైల్వే అభివృద్ధికి పెద్దపీట వేసిందనిఈ బడ్జెట్ యావత్ భారతదేశం అభివృద్ధి పథంలో అందరూ మెచ్చే బడ్జెట్ అని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు అన్నారు.



గంపలగూడెం మండలం పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శీలబోయిన శ్రీను..

-ఎన్ టి ఆర్ జిల్లా,కలంకౌంటర్ :



తిరువూరు చీరాల సెంటర్ లో సర్వోదయ ప్రాధమికోన్నత పాఠశాల ఎదురుగా ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ తీగెలు చేతికందే ఎత్తు లో ఉండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు నిత్యం ఈ ప్రాంతంలో రాకపోకలు సాగిస్తుంటారని, విద్యుద్ఘాతానికి గురయ్యే ప్రమాదం ఉన్నందున విద్యుత్ వైర్లను ఎత్తులో ఉంచాలని కోరుతున్నారు.

-తిరువూరు ఎన్ టి ఆర్ జిల్లా,కలంకౌంటర్ :

## నారా భువనేశ్వరుని కలిసి ఘనంగా సన్మానించిన ఎమ్మెల్సీ శ్రీకాంత్ కుటుంబ సభ్యులు





**కందుకూరు,కలంకౌంటర్ :** నిజం గెలవాలి యాత్రలో భాగంగా కందుకూరు విచ్చేసిన తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ని కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో కలిసి నారా భువనేశ్వరుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి శ్రీకాంత్ కుటుంబ సభ్యుల తోటి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పోకూరి రాంబాబు, శ్రీకాంత్ తండ్రి ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబ, మల్లికార్జునస్వామి వారిని దర్శించుకున్న నారా లోకేశ్



**శ్రీశైలం,కలంకౌంటర్ :** శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారిని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అంతకు ముందు ఆలయం వద్ద లోకేశ్‌తో పాటు ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌కు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వారికి వేదాశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. తొలుత సాక్షి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## ఎస్పీ మలిక గర్గ్ ను మర్యాదపూర్వకంగా కలసిన సి ఐ దుర్గా ప్రసాద్




**ఒంగోలు, కలంకౌంటర్ :** సాధారణ బదిలీలలో భాగంగా సిఐ దుర్గ ప్రసాద్ ప్రకాశం జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నుండి నూతనంగా ఏర్పడిన చీమకుర్తి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ కి బదిలీ అయినారు. ఈ సందర్భంగా పియస్ లో రిపోర్ట్ చేస్తుకున్న తదుపరి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛమును అందించారు.

## కమిషనర్ కృష్ణారెడ్డి ని కలిసి స్వాగతం చెప్పిన నాయకులు



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పురపాలక సంఘంకు నూతనంగా విచ్చేసిన కమిషనర్ కృష్ణారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ప్రజా సంఘాల నాయకులు స్వాగతం పలికారు. కందు కూరు పురపాలక సంఘం లోని పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణం అభివృద్ధి కి అందరూ సహకరించాలని కోరారు. జె సి యస్ కో ఆర్డినేటర్ ,న్యాయవాది ముప్పవరపు కిషోర్ చెప్తూ అధికారులు సహకారం వలనే శాసనసభ్యు లు మానుగుంట మహీధరరెడ్డి గారిని అభివృద్ధి ప్రధాత , అపర భగీరథుడు అని అంటున్నారు .అధికారులు ఎంత అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే అన్ని నిధులను ఎమ్మెల్యే తీసుకుని వస్తారని తెలియజేయటం జరిగింది. కమిషనర్ కృష్ణారెడ్డి ని కలిసి వారిలో ఎపిడి మాజీ అధ్యక్షుడు గేరాచిరంజీవి, దమ్మ చక్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉపాసకులు గాండ్లహరిప్రసాద్ భోది వున్నారు. ఈసందర్భంగా అంబేద్కర్ వ్యక్తిత్వం తెలియజేసే శీల శిఖరం పుస్తకం ను బహుకరించారు.

# ప్రభుత్వం అందిస్తున్న ఆసరా నిధులను సద్వినియోగం చేసుకోవాలి !!

● రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్





**ఆకునూరు ( ఉయ్యూరు),కలంకౌంటర్ :** రాష్ట్రంలోని మహిళలకు అండగా నిలుస్తూ, వారిని ఆర్థికంగా చేయూతను ఇచ్చేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న ఆసరా నిధులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి,పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ పేర్కొన్నారు. గురువారం ఆయన కృష్ణాజిల్లాలోని పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరు మానఫలం ఆకునూరు జిల్లా పరిషత ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నాలుగో విడత వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్దిని అందించారు. ఉయ్యూరు మండలంలో 768 స్వయం సహాయక సంఘాలలో 7, 577 మంది సభ్యులు ఉంటే వీరికి 25 కోట్ల 40 లక్షల 11 వేల 746 రూపాయలు నిధులు జమ కాగా, నేడు ఆకునూరు గ్రామంలో 76 స్వయం సహాయక సంఘాల లోని 766 మంది సబ్యులకు ఇప్పటివరకు 3 కోట్ల 51 లక్షల 19 వేల 087 రూపాయలు, చిన ఓగిరాల గ్రామంలో 69 స్వయం సహాయక సంఘాలలోని 683 మంది సబ్యులకు ఇప్పటివరకు పొదుపు మహిళా సంఘాలకు 2 కోట్ల 10 లక్షల 36 వేల 068 రూపాయలు, పెద ఓగిరాల గ్రామంలో 72 స్వయం సహాయక సంఘాలలోని 723 మంది సబ్యులకు ఇప్పటివరకు 2 కోట్ల 66 లక్షల 368 రూపాయలు, అలాగే గండిగుంట గ్రామంలో 114 స్వయం సహాయక సంఘాలలోని 1,124 మంది సబ్యులకు ఇప్పటివరకు 4 కోట్ల 20 లక్షల 91 వేల 128 రూపాయల నిధులకు సంబంధించిన చెక్కులను మంత్రి జోగి రమేష్ పంపిణీ చేశారు. తొలుత గండిగుంట గ్రామానికి చెందిన గూడవల్లి జెస్సిరాణీ, ఆకునూరు గ్రామానికి చెందిన కొడాలి పార్వతి జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం, అభివృద్ధి గూర్చి చెబుతూ, స్వయం సహాయక సంఘాల ద్వారా తాము పొందిన ప్రగతిని వివరించారు. మహిళల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి కనబరుస్తున్న గతంలో తామెన్నడూ చూడలేదని కనుక వైసీపీకి మహిళలు అంతా మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ, వైయస్సార్ ఆసరా పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల ఆర్థిక పురోగతికి దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం ద్వారా మనం ఆర్థికంగా అభివృద్ధి చెంది మన కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఈ పథకంను తీసుకొని రావడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం చేపట్టే విధానాల్లో ఇంటిల్లిపాదిని శక్తివంతులుగా చేసే ప్రయత్నంలో భాగమే ఇదని, మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు అనేక రూపేణా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, ఇంటిలో యజమానురాలుగా మిమ్మల్ని నిలబెట్టేలా చేస్తున్న ప్రభుత్వాన్ని గుర్తించాలన్నారు. ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని మంత్రి జోగి రమేష్ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు మహిళలకే లబ్ధిచేకూరేలా ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఒక మహిళ బాగుంటే ఇంటిల్లపాది ఆనందంగా ఉంటారనే ఉద్దేశ్యంతో ఈ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, అటువంటి మహిళలు పేదరికం నుండి సమాజంలో గౌరవంగా తిరిగేలా ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఓటర్లను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కార్యక్రమాలను అమలు చేయడం లేదని, 8వ తరగతి విద్యార్థులకు అమ్మఒడి, ట్యాబులు పంపిణీ, నాడు నేడుతో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకు వచ్చిన సంగతిని ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మండల ఎంపీపీ చీలి కల్పన, వైస్ ఎంపీపీ గంజి స్వర్ణ కుమారి, చెరకు అభివృద్ధి మండలి చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ రమాదేవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జంపాన కొండలరావు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు,ఆకునూరు, చిన ఓగిరాల, పెద ఓగిరాల, గండిగుంట గ్రామాల సర్పంచులు, ఎంపీడీవో ఉమాదేవి , తాసిల్దారు మస్తాన్ , వెలుగు సిబ్బంది, వివిధ శాఖల మండల అధికారులు,పెద్ద సంఖ్యలో పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొండేపి లో పోలేరమ్మ తల్లి ప్రచార రథం

**కామేపల్లి,కలంకౌంటర్ :** ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా కామేపల్లి లో వేంచేసి ఉన్న పోలేరమ్మ అమ్మవారిరథం కొండేపి శివాలయం నుండి ప్రారంభమై కొండేపి నగర వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సూరంపల్లి, ఆలయ ఈవో, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## మర్యాద పూర్వక కలయిక



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం లో గురువారం కలెక్టరేట్లోని చాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ తోట సతీష్

## పులుగు మధుసూదన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం..

● ఎవరు ఎన్ని చెప్పినా అధిష్టానం నాకు మాట ఇచ్చింది..

● టికెట్టు నాదే.. ● ప్రజలు ఆశీర్వదిస్తే గెలుపు నాదే..





**బాపట్ల,కలంకౌంటర్ :** స్థానిక వన్వే రోడ్ లో అన్నపూర్ణ థియేటర్ ఎదురు సందులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం పులుగు మధుసూదన్ రెడ్డి గురువారం ప్రారంభించి ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించి బాపట్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ధర్నా నిర్వహిస్తున్న యుటిఎఫ్ టీచర్స్ కు తన మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి,సుధాకర్ రెడ్డి, యువత, మధుసూదన రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సీటు ముస్లిం మైనార్టీలకు కేటాయించాలి -ఎస్.కె సందాని బాషా

**కందుకూరు, కలంకౌంటర్ :** త్వరలో వైసిపి పక్షాన రాజ్యసభలో ఎంపిక చేయనున్న మూడు రాజ్యసభ సీట్లలో ముస్లిం మైనార్టీ వర్గాలకు రాజ్యసభ కేటాయించాలని ఆ వక్ఫ్బోర్డు జిల్లా సభ్యులు ఎస్కే సందాని భాషా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కోరారు నిరంతరం ముస్లిం మైనార్టీలు వైసీపీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని ఈ నేపథ్యంలో వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత అందిస్తున్నారని అన్నారు ఈ నేపథ్యంలో ఇంతవరకు రాజ్యసభ సీటు లభించని ముస్లిం మైనార్టీలకు రాజ్యసభ కేటాయించి మరోసారి ముఖ్యమంత్రి ముస్లిం పక్షపాతి అని కొనియాడ పడాలని ఆకాంక్షించారు

## వార్షికోత్సవం




**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్లస్ 75వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోపిదేవి జడ్పిటిసి సభ్యులు మేడబలిమీ మల్లికార్జునరావు, మండల పరిషత్ అధ్యక్షురాలు రావి దుర్గావాణి, మోపిదేవి గ్రామపంచాయతీ సర్పంచ్ నందిగం మేరీ రాణి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కంటంనేని కుటుంబరావు, రావి నాగేశ్వరరావు, పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. తదనంతరం మెరిట్ విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.





## పదవీ విరమణ పొందిన హోం గార్డుల్ని సన్మానించిన ప్రకాశం జిల్లా ఎస్పీ మలికగార్గ్

-ఒంగోలు,కలంకౌంటర్ :

# సాక్షి గణపతిని దర్శించుకున్న నారా లోకేశ్





**శ్రీశైలం,కలంకౌంటర్ :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శ్రీశైలం పర్యటనకు వచ్చారు. కుటుంబసభ్యులతో కలిసి కర్నూలు జిల్లా సున్నిపెంట హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న ఆయనకు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టీడీపీ నేతలు ఎన్ఎండీ ఫరూక్, రాజశేఖర్‌రెడ్డి, పలువురు జనసేన నేతలు స్వాగతం పలికారు. అనంతరం సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌తో కలిసి సాక్షి గణపతి స్వామిని లోకేశ్ దర్శించుకున్నారు. అనంతరం శ్రీశైలం ఆలయంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి దర్శనానికి వెళ్లారు.

# రాజీ లేని పోరాటం చేస్తాం : కేసీఆర్





**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణను సాధించి, స్వరాష్ట్రాన్ని పదేండ్ల అనతికాలంలో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ప్రగతి పథంలో నడిపించి, దేశానికి ఆదర్శంగా నిలిపిన బిఆర్ఎస్ పార్టీ మాత్రమే రాజీ లేని పోరాటాలతో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతుందనీ బిఆర్ఎస్ అధినేత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె చంద్ర శేఖర్ రావు పునరుద్ఘాటించారు. గురువారం గజ్వేల్ ఎమ్మెల్యే గా అసెంబ్లీ లో ప్రమాణస్వీకారం అనంతరం నంది నగర్ నివాసంలో పార్టీ ఎమ్మెల్యేల తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు కార్యాచరణ గురించి పార్టీ నేతలకు అధినేత దిశా నిర్దేశం చేశారు. త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన కార్యాచరణ సంబంధిత అంశాల గురించి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, మల్లా రెడ్డి, జగదీష్ రెడ్డి, కెపి వివేకానంద దానం నాగేందర్ సహా పలువురు పార్టీ శాసనసభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా ప్రమాణ స్వీకారం సందర్భంగా అసెంబ్లీ పరిసర ప్రాంతం జనసందోహంతో నిండిపోయింది. శస్త్ర చికిత్స అనంతరం కోలుకున్న తనను కలవడానికి వేలాదిగా అసెంబ్లీ కి తరలివచ్చిన పార్టీ నేతలు అభిమానులను అధినేత పేరు పేరునా పలకరించారు. ఈ సందర్భంగా పూల బొకేలు శాలువాలను అందించి తెలంగాణ సాధకుడు తెలంగాణ ప్రగతి ప్రదాత,తమ అధినేతతో అభిమానులు తమ అప్యాయతను పంచుకున్నారు. అభిమానుల కోరిక మేరకు వారితో కలిసి కేసీఆర్ గారు ఫోటోలు దిగారు. అనంతరం నంది నగర్లో కూడా ప్రజలు కేసీఆర్ ను కలిశారు.

# 2047 నాటికి అభివృద్ధి భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

- మౌళిక రంగానికి, స్కిల్ ఇండియాకు కేంద్ర తోడ్పాటును స్వాగతిస్తున్నాం
- విభజనచట్టం హామీల అమలుకు నిధులు సాధించడంలో జగన్ మరోమారు విఫలం
- వైసీపీకి 31 మంది ఎంపీలు ఉన్నా ఉపయోగం శూన్యం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కె. అచ్చెన్నాయుడు



**అమరావతి,కలంకౌంటర్ :** స్వాంతంత్ర్యం సాధించి 2047 నాటికి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేలా కేంద్ర బడ్జెట్ ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. బడ్జెట్ నిర్ణయాలు ఆ లక్ష్యసాధన దిశగా ఉన్నాయని ఆయన కొనియాడారు. మౌళిక రంగానికి, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వడం మంచి పరిణామని అచ్చెన్న అన్నారు. దేశ గతిని మార్చే మౌళిక రంగానికి 11 లక్షల కోట్లు కేటాయించడంతో పాటు 1.40 కోట్ల మంది యువతకు స్కిల్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని అమలు చేయాలనుకోవడం హర్షణీయం అన్నారు. 2014 – 2019 మధ్య కాలంలో నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగాల కల్పనలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2024లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి 10 ఏళ్ల కాలపరిమితి ముగుస్తున్నా రాష్ట్రానికి నిధుల సాధనలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫమయ్యింది. గత 5 ఏళ్లలో వైసీపీ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రం అన్ని రంగాల్లో తీవ్రంగా నష్టపోయింది. 25 మంది ఎంపిలు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పిన జగన్ రెడ్డి 31 మంది ఎంపీలను పెట్టుకుని రాష్ట్రానికి ఏం తెచ్చారో చెప్పాలి. విభజన చట్టంలో కేటాయించిన 11 జాతీయ విద్యా సంస్థలను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొస్తే వాటికి నిధులు కూడా తేలేకపోవడం జగన్ రెడ్డి వైఫల్యం కాదా?. కేంద్ర ప్రాయోజిక పథకాలకు రాష్ట్ర వాటా నిధులు కూడా ఇవ్వలేక వేల కోట్ల కేంద్ర నిధులను నిరుపయోగం చేయడం తప్ప జగన్ రెడ్డి చేసింది శూన్యం అన్నారు.

# స్ట్రీట్ లైట్ లు ప్రారంభించిన మేయర్, పేర్ని కిట్టు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** గిలకలదిండి లో జగనన్న కాలనీ లో ఇచ్చిన పట్టాల వద్ద స్ట్రీట్ లైట్ లను ప్రారంభించిన మచిలీపట్నం నియోజకవర్గఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి, మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ,డిప్యూటీ మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్లు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు

# అట్టహాసంగా కోనా జన్మదిన వేడుకలు










**కైకరం (ప.గో.జిల్లా),కలంకౌంటర్ :** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి మండల, జిల్లా, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘాల నాయకులు, ప్రముఖులు భారీ సంఖ్యలో తరలి వచ్చి గజమాల లు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ రోజు చేసిన సేవా కార్యక్రమాలు 2.5 లక్షలతో తూర్పు వీధి రామాలయం ప్రహరీ ప్రారంభోత్సవం. 1.5 పడమర వీధి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ప్రహరీ గోడ నిర్మాణానికి శంఖుస్థాపన. 1.5 లక్షల రూపాయలు వ్యయం తో రోశయ్య గారి గ్రానైట్ రాయి తో విగ్రహం. 1.5 లక్షల రూపాయలు వ్యయం తో వికలాంగులకు గ్రైండర్ లు, 250 మంది పేద మహిళలకు. చీరల పంపిణీ, స్కూల్ కి. 25. కుర్చీలు. అందజేట మొత్తం గా. 7 లక్షల రూపాయలు వ్యయం తో సేవా కార్యక్రమాలు. సొంత నిధులు 25 లక్షల రూపాయలు మూలధనం తో కోనా చారిటబుల్ ట్రస్ట్. ఆవిష్కరణ







Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com